# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## తిమ్మారెడ్డిగూడెంలో రైతులకు శాస్త్రీయ సాగుపై అవగాహన





**ప్రజానావ, మునగాల:** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని శాస్త్రవేత్తలు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (రాజీూాఖ), తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కీటక శాస్త్రవేత్త శ్రీమతి ఎ. రాములమ్మ మాట్లాడుతూ. వానాకాలం సీజన్‌కు ముందుగానే రైతులు సరైన విత్తన రకాల ఎంపికపై దృష్టి పెట్టాలని సూచించారు. రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియాను అధికంగా వినియోగించడం వల్ల నేల సారం తగ్గిపోతుందని, దీని ప్రభావం భవిష్యత్ పంటలపై పడుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి విధానం, నూతన వరి వంగడాలు, రసాయన పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి బి. రాజు మాట్లాడుతూ. కొయ్యకాలును కాల్చకుండా భూమి సారాన్ని కాపాడాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. నానో యూరియా, నానో ణాూా వినియోగంతో తక్కువ ఖర్చుతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎ. మహిత, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డా. టీ. హరిత, డా. బి. మమత, డా. ఇ. భాస్కర్, గ్రామ ఉపసర్పంచ్ వై. రష్మిత, ఆదర్శ రైతులు జీ. వీరారెడ్డి, ఎమ్. శ్రీనివాస్ రెడ్డి, చి. రాధాకృష్ణ పాల్గొన్నారు. సుమారు 82 మంది రైతులు, అందులో 68 మంది పురుషులు, 14 మంది మహిళా రైతులు పాల్గొని శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చలు నిర్వహించారు.

# రైతు వారంలో కాలువలకు జీవం



### భారకత్‌గూడెంలో ఆర్-9 కాలువల పూడిక తొలగింపు పనులు..

**ప్రజానావ, మునగాల:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన - రైతు వారం కార్యక్రమంలో భాగంగా మునగాల మండలం భారకత్‌గూడెం గ్రామంలో ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించిన కాలువల పూడిక తొలగింపు, మరమ్మత్తు పనులు శుక్రవారం చేపట్టారు. సాగునీరు ప్రతి ఎకరాకు చేరేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో అధికారులు పనులను పరిశీలించి సూచనలు చేశారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించడం ద్వారా నీటి ప్రవాహం మెరుగుపడి టెయిల్ ఎండ్ రైతులకు కూడా సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. పూడిక తొలగింపు పనులు పూర్తయిన అనంతరం సాగునీటి సరఫరా మరింత సక్రమంగా జరిగి రైతులకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. ఆనంద్, అనంతగిరి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంప్రసాద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. మహేష్, ఏఈఈలు బడే సత్యనారాయణ, తుమ్మల శ్రీనివాస్, నిరంజన్ పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ రామిరెడ్డి, స్థానిక రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇంటితో గృహ వసతి

### గృహ ప్రవేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు

**ప్రజానావ, సిరిసిల్ల :** దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని సిరిసిల్ల కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణ విలీన గ్రామం చంద్రంపేట వార్డులో శుక్రవారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమానికి బ్లాక్ సూర దేవరాజు, సూర నిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీరు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూనె శ్రీనివాసు, కత్తెరపాక ఎల్లయ్య, గుడిసెట్టి బాలరాజు, నూనె త్రివేణి, సదుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ పోస్టర్ల ఆవిష్కరణ

**ప్రజానావ, సిరిసిల్ల :** ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ నెక్లెస్ రోడ్ గద్దర్ ప్రాంగణంలో జరిగే తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్, జ్యోతి రావు పూలే చౌరస్తాలో తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య, జిల్లా కార్యదర్శి కొంకణాల అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అందె నరేష్, గొంతే రవి వర్మ, ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షులు దర్శనం కిషన్, సిరిసిల్ల అధ్యక్షులు లాలా దేవయ్య, వేములవాడ అధ్యక్షులు మామిండ్ల నారాయణ, సిరిసిల్ల మండల సెక్రటరీ ఏళ్ల పోచెట్టి, జిల్లా కమిటీ మెంబర్ వేముల రమేష్, కొనరావుపేట మండల సభ్యులు ఆనందరావు, కొనరావు పేట మండల కమిటీ మెంబర్ లింగయ్య, వేములవాడ మండల సభ్యులు, కేసరి రామచంద్రం, చందుర్తి మండల సభ్యులు, చెప్యాల సంతోష్, కొనరావుపేట మండల సభ్యులు మరియు తెలంగాణ జన సమితి నాయకులు పాల్గొన్నారు.



## రైతు వారోత్సవాల్లో రైతుల వద్దకు శాస్త్రవేత్తలు



**ప్రజానావ, గన్నేరువరం:** మండలంలోని మాదాపూర్ గ్రామంలో రైతు వారోత్సవాల్లో భాగంగా రైతుల వద్దకు శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మాదరి శ్రీనివాస్ సేంద్రియ వ్యవసాయంలోని ముఖ్యమైన అంశాలు క్షేత్ర మౌలిక సదుపాయాలు జీవ ఆవాస మరియు వైవిధ్య అభివృద్ధి సేంద్రియ నేలగా మార్చుట నేలను సంరక్షించుట అవసరం మేరకే దుక్కి దున్నుట మిశ్రమ వ్యవసాయం పాటించుట పాలు మిశ్రమ పంటలను సాగు చేయుటకు చేయుట కొరకు రైతులు ముందుకు రావాలని పంట మార్పిడి చేయుట సేంద్రీయ పదార్థాలను సేంద్రియ ఎరువుల జీవన ఎరువులను ఎరువులను ఉపయోగించుట కలుపు యజమాన్యం చీడపీడల యజమాన్యం విచక్షణ సాగునీరు వాడటం రైతులు మేలుకోలను పాటించి శాస్త్రవేత్తలు చెప్పిన విధంగా వ్యవసాయం చేసి అధిక దిగుబడులు పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెటర్ని డాక్టర్ సురేందర్ రెడ్డి ఏ ఈ ఓ సాయికుమార్ పాలకేంద్రం అధ్యక్షుడు బండి తిరుపతి మరియు మహిళా రైతులు గ్రామ రైతులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం గుడాటి శ్రీకాంత్



**ప్రజానావ, దోమ:** దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా పలు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం చేయడం జరిగింది. ఏదైనా సాధ్యం అంటే కాంగ్రెస్ పార్టీ నుంచి సాధ్యమవుతుంది అని ఈ ప్రభుత్వం నిరూపించింది. ఎందుకంటే గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ అని ఒక్క ఇల్లు ఇవ్వలే? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎంతోమంది నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందంటూ ప్రజలు ఆనందపడుతున్నారు. పరిగి నియోజకవర్గంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడాటి లక్ష్మమ్మ కుమారుడు దోమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిష్టయ్య వార్డ్ మెంబర్స్ పిసత్యనారాయణ శ్రీనివాస్ కాంట్రాక్టర్ హైమద్ ఖాన్ కళ్యాణ్ రెడ్డి సుమంత్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పని చేసే కార్యకర్తలను గుర్తించే గుణం రాంమోహన్ రెడ్డి కె సాధ్యం

### రాథోడ్ శ్రీనివాస్ నాయక్.



**ప్రజానావ, కులకుచెర్ల:** గిరిజన నాయకుడికి పార్టీ అధ్యక్షులు బాధ్యత ఇచ్చిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు,లాల్ సింగ్ తండా గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్. కుల్కచర్ల మండల పరిధిలోని నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమించబడిన గోపాల్ నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, లాల్ సింగ్ తండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మరియు వారి బృందం. ఈ సందర్భంగా రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ. కుల్కచర్ల మండల పరిధిలోని అధికార పక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక గిరిజన నాయకుడికి గతంలో విద్యార్థి సంఘంలో పనిచేసినటువంటి గోపాల్ నాయక్ గారికి గౌరవంగా మండల అధ్యక్షునిగా పదవి ఇవ్వడం అనేది చాలా సంతోషకరమైన విషయమని ఈ యొక్క పదవికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మ్య నాయక్ తండా సర్పంచ్ సువాలమ్మ, దీప్లా నాయక్ తండా సర్పంచ్ అంజలి బాయి, భరత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్, మన్యా నాయక్, శ్రీను నాయక్ పరశురాం నాయక్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

